# పరివర్తన

-కర్లపూడి విజయలక్ష్మి

ఇంటి వాతావరణం వేడెక్కింది. ఆవేశం హద్దు దాటింది. మాటా మాటా పెరిగింది. నువ్వెంత అంటే నువ్వెంత?... పర్యవసానం?

"నా మాట లక్ష్యపెట్టని దానివి నాకు అక్కర్లేదు. తక్షణం బయటకి పో" కోపంగా అన్నాడు రమేష్.

"ఏయ్...ఆవేశంలో ఏం మాట్లాడుతున్నావో అర్థమవుతోందా?" అడ్డుకోబోయాడు రాఘవరావు.

అంతకంటే ముందు...

"ఏం.. నేనెందుకు వెళ్లాలి? ఈ ఇంటికి అద్దె కడుతున్నది నేను. నువ్వే బయటకు వెళ్లు" జవాబు బాణంలా రివ్వున దూసుకొచ్చింది.

రాఘవరావు నిర్ఘాంతపోయి చూసాడు.

ఆ మాటకి రమేష్ షాకయ్యాడు. అలా మాట్లాడుతుందని ఊహించలేకపోయాడు.

తేరుకోవడానికి కొద్ది నిముషాలు పట్టింది.

జరుగుతున్నది పిల్లలకి అర్థం కాకపోయినా ఏదో తెలియని భయం వారిలో ప్రవేశించి బితుకుబితుకుమంటూ ఇద్దర్నీ మార్చి మార్చి చూస్తున్నారు.

"ఒకే...అలాగే నీ ఇష్టం. నీ ఇంట్లో నువ్వే ఉండు. నేను, నా పిల్లలు, నా తండ్రి వెళ్లిపోతాం" అంటూనే రాఘవరావు బట్టలు, తన బట్టలు రెండు బ్యాగుల్లో సర్దాడు. పిల్లలవి సర్దబోతుంటే...

విసురుగా బ్యాగు లాక్కుని "నా పిల్లలు నాతోనే ఉంటారు" స్థిరంగా చెప్పింది.

పిల్లలిద్దరికి తండ్రి తమని విడిచి వెళ్లిపోతున్నాడని అర్థమవగానే తండ్రి వంక దిగులుగా చూసారు.

"ఒరేయ్... దేన్నీ తెగేవరకు లాగకూడదు. ఇద్దరూ ఆవేశపడిపోయారు. మంచినీళ్లు తాగినంత సులభంగా తొందరపాటు నిర్ణయం తీసుకున్నారు. మీరు తీసుకున్న నిర్ణయం చాలా తప్పురా. అర్థంలేని పంతాలకు పిల్లలను బలిపశువులను చేయకండి. అదీ నా కారణంగా. తగినంత కాలక్షేపం లేక నేను ఇక్కడ ఉండలేకపోతున్నాను. అందుకే నేను మన గ్రామానికి వెళ్లిపోతాను" కొడుకు కోడలు తన కారణంగా వేరుకుంపట్లు పెట్టే స్థితికొచ్చినందుకు లోలోనే కుమిలిపోతూ అన్నాడు.

"ఆహాహా... ఎంత చక్కగా నటిస్తూ నీతులు చెబుతున్నారు? ఆయననిలా రెచ్చిపోవడానికి, మమ్మల్ని విడిచి ఒక్క క్షణం కూడా ఉండని మనిషి ఈ రోజున ఇలా వదిలి వెళ్లడానికి కారణం మీరు కాదూ?" ఇంకా ఏదో అనబోతుండగా...

"నోర్మూయ్... పిచ్చిపిచ్చిగా మాట్లాడకు. ఇంకొక్క మాటన్నావంటే మర్యాద దక్కదు. నా సహనాన్ని ఇంకా ఇంకా పరీక్షిస్తున్నావు" గట్టిగా అరిచాడు.

తండ్రి వెంట పడి పిల్లలెక్కడ వెళ్లిపోతారోనని ఇద్దర్నీ పొదివి పట్టుకుంది రాజ్యం.

"నాన్నా... ఆ మనిషి మనసేంటో నీకింకా అర్థంకాలేదు. అందుకే అలా మాట్లాడుతున్నావు" రాఘవరావుని తీసుకుని బయటకు నడిచాడు.

"నాన్నా! మేమేం తప్పు చేసామని మాకీ శిక్ష వేసావు' అన్నట్లు దీనంగా చూస్తున్న పిల్లల చూపులకి జవాబు చెప్పలేక తలొంచుకుని వడివడిగా నడిచాడు.

ఆడవాళ్లని ముఖ్యంగా భార్యని హీనంగా చూడడం, చులకనగా మాట్లాడడం రమేష్‌కి ఇష్టంలేని పదాలు. అయినా రాజ్యాన్ని నువ్వెంత... ఆఫ్టరాల్ ఆడదానివి అని అర్థం వచ్చేలా బయటకిపో అన్నాడంటే అతని మేల్ ఈగో కానేకాదు. అతను అనుభవించిన మానసిక క్షోభే ఆ పరిస్థితికి కారణం.

రాజ్యం ప్రతి చిన్న విషయాన్ని పెద్దది చేసి అరచి గోల చేస్తుంది. నీ మాట నేనెందుకు వినాలనే మొండివైఖరి. తన పంతమే నెగ్గాలనే విపరీత మనస్తత్వం.

అలా అని రాజ్యం తన వ్యక్తిత్వాన్ని, అభిప్రాయాల్ని చంపుకుని అణిగిమణిగి ఉండాలని రమేష్ అనుకోలేదు.

తండ్రి, చదువు నేర్పిన సంస్కారం అతనిలో వుంది.

"నా సహనానికి ఓ హద్దుంది. నా కళ్లముందే నా కన్నతండ్రిని సంస్కారం లేకుండా మాట్లాడడం, హీనంగా చూడడం ఓ కొడుకుగా చూస్తూ సహించలేకపోయాను. సొసైటీలో గుర్తింపును, గౌరవప్రదమైన జీవితాన్ని అందించిన తండ్రిని అగౌరవపరుస్తుంటే బాధ్యతగల ఒక కొడుకుగా స్పందించాను"

రాఘవరావు స్టేట్ గవర్నమెంట్‌లో చిరుద్యోగి. రమేష్ టెన్త్ చదువులో ఉన్నప్పుడే తల్లి సీతమ్మ మరణించింది. ముగ్గురు పిల్లలున్నారు. ఇంటికి ఆడదిక్కు అవసరం ఉంది. మళ్లీ పెళ్లి చేసుకోమని దగ్గరి బంధువులు, స్నేహితులు సలహా ఇచ్చారు. కానీ రాఘవరావు ససేమిరా అంగీకరించలేదు.

పిల్లలంటే ప్రాణం. వచ్చేది సవతి తల్లే అవుతుంది కాని పిల్లలకి తల్లి కాలేదు. చూస్తూ చూస్తూ పిల్లల్ని కష్టాలపాలు చేయడం ఇష్టం

లేక తనే తల్లిగా మారాడు.

తనే వంట చేసేవాడు. ముగ్గురికీ కొసరి కొసరి వడ్డించేవాడు. వాళ్లు తృప్తిగా తింటుంటే సంతోషంగా చూసేవాడు. ఇంటి పని, ఆఫీసు పని చేస్తూన్న తండ్రి అంటే పిల్లలకి గౌరవం రెట్టింపు అయ్యింది. తల్లిలేని లోటు ఏనాడూ కన్పించనీయలేదు.

రమేష్‌కి డిగ్రీ పూర్తి అయిన తరువాత బ్యాంకులో క్లర్క్‌గా జాయిన్ అయ్యాడు.

ఆ రోజు ఇంట్లో పండుగే అయినా తల్లి వుంటే ఎంతో సంతోషించేది



అన్పించింది.

అందరి కళ్లు చెమర్చాయి. మూడేళ్ల తరువాత చెల్లెలు అంజలికి మంచి సంబంధం కుదిర్చాడు. ఆమె పెళ్లి తరువాత తమ్ముడు సురేష్‌ని ఎమ్‌సిఏలో జాయిన్ చేసాడు.

రెండేళ్ల తరువాత మరో బ్యాంకు ఎంప్లాయి రాజ్యంతో రమేష్‌కి పెళ్లయింది.

తండ్రి రిటైర్‌మెంట్ తరువాత వచ్చిన డబ్బుతో అంజలి పెళ్లి అప్పు ఉంటే తీర్చేసారు. ఆర్థిక సమస్యలు లేవు ఆనందంగా ఉన్నారు.


రిటైర్‌మెంట్ తరువాత రాఘవరావు సొంత గ్రామంలోకి వెళ్లాడు. అప్పుడప్పుడు పిల్లలు వెళ్లి తండ్రిని చూసి వచ్చేవాళ్లు.

కొంతకాలానికి అనారోగ్య కారణంగా ఇంటి పని, వంట పని చేసుకోలేక ఇబ్బంది పడుతున్న తండ్రిని గ్రామం నుంచి తన దగ్గరకి తీసుకువచ్చాడు రమేష్.



## దటీడ్ సెలీనా!

సెలీనా జైట్లీ ఈమధ్యా తను ఎక్కడ షూటింగ్‌లో వున్నా యూనిట్ వాళ్లని తెగ ఆకర్షిస్తోందిట. ఎలాగంటారా? తను ప్రయాణించే వానిటీ వాన్‌లో టాటా స్కై సెట్‌ని అమర్చుకుందిట. దీంతో టీవీ చానళ్లన్నీ ఎంచక్కా క్లియర్‌గా వస్తాయిట ఎక్కడైనా. ఏమాత్రం ఖాళీగా దొరికితే చాలు, టీవీ చూస్తూ కూర్చుంటుందిట సెలీనా. ఆమెతో పాటే ఖాళీగా వున్న యూనిట్ వాళ్లకీ మంచి కాలక్షేపంగా వుంటోందిట. ఎలాగోలా తన దైన స్పెషాలిటీతో జనాల్లో గుర్తింపు తెచ్చుకుంటూ దటీజ్ సెలీనా అనిపించుకుంటోందిట.




తీసుకొచ్చే ముందు రాజ్యానికి అంతా వివరించాడు 'ఎంతో కష్టపడి పెంచి మమ్మల్ని ఈ స్థితిలో నిలబెట్టారు. జీవితంలో అలసిపోయారు. ఆయన శేషజీవితం ప్రశాంతంగా గడవాలని తీసుకొస్తున్నాను. కొడుకుగా నాకేకాదు కోడలిగా నీకూ బాధ్యత ఉంది. ఆయన్ని అభిమానంగా, ఆదరంగా, నీ తండ్రిలా చూసుకో' అని.

అన్నింటికీ మౌనమే జవాబు.

***

రాఘవరావుకి టైమ్‌కి అన్నీ అమరేలా చూసుకునేవాడు రమేష్. బ్యాంకుకు వెళ్లేముందు "నాన్నా... వేళకి భోజనం చేయండి. టీపాయ్ మీద టాబ్లెట్లున్నాయి వేసుకోండి'' అని చెప్పేవాడు.

ఆ మాటలకి రాఘవరావు నవ్వుతూ తలూపేవాడు. కొడుకు చూపిస్తున్న ప్రేమకి, ఆదరణకి మురిసిపోయేవాడు.

తల్లిపోయిన తరువాత తండ్రి తమ ముగ్గుర్ని కూడా కంటికి రెప్పలా ఎలా కాపాడారో తను కూడా అలా చూసుకోవాలని తాపత్రయపడేవాడు రమేష్.

పిల్లలిద్దరూ 'తాతయ్యా...తాతయ్యా' అంటూ ప్రేమగా కబుర్లు చెప్పేవారు.

బదులుగా రాఘవరావు చిన్న చిన్న నీతి కథలు, వాళ్లకి అంతగా పరిచయంలేని పల్లెటూరి విషయాలు చెబుతుంటే ఇంతలేసి కళ్లతో ఆశ్చర్యంగా చూస్తూ కబుర్లు వినేవారు.

రమేష్ ట్రైనింగ్ కోసం వారంరోజులపాటు హైదరాబాద్‌కు వెళుతూ "రాజ్యం... నాన్నని జాగ్రత్తగా చూసుకో. ఆయనకు కాస్త మొహమాటం ఎక్కువ. పిల్లలూ... తాతయ్యను జాగ్రత్తగా చూసుకోండి, ప్రశ్నలతో విసిగించకండి...'' జాగ్రత్తలు చెప్పి వెళ్లాడు.

రాజ్యం ఈ అవకాశాన్ని జారవిడుచుకోదలచుకోలేదు. రుసరుసలాడుతూ కాఫీ, టిఫిన్లు చప్పుడు చేస్తూ టేబుల్ మీద పెట్టేది. పిల్లల్ని రాఘవరావు దగ్గరకు వెళ్లకుండా జాగ్రత్తపడేది. పిల్లలిద్దరూ తల్లి ప్రవర్తనని వింతగా చూసేవారు.

హాల్లో వొలికిన నీళ్లు తుడవకుండా నిర్లక్ష్యంగా వదిలేసింది రాజ్యం. ఫలితంగా రాఘవరావు కాలుజారి పడిపోయాడు.

రమేష్ రోజుకి రెండుమూడుసార్లు ఫోన్ చేసి మాట్లాడినా తను పడిపోయిన విషయం తెలిస్తే కొడుకు ఎక్కడ కంగారు పడిపోయి వచ్చేస్తాడేమోనని చెప్పలేదు. అంత బాధనీ పంటి బిగువున భరిస్తూ అలాగే ఉన్నాడు. రాజ్యం చెప్పలేదు.

ట్రైనింగ్ నుండి తిరిగి రాగానే పిల్లలు చెప్పిన మొదటి మాట తాతయ్య పడ్డాడని.

ఆ మాట వినగానే రమేష్‌కి ఎంతో కోపమొచ్చింది. ముందు హాస్పటల్‌కు తీసుకువెళ్లాడు.

పాదం ఎముక ఫ్రాక్చర్ అయింది.

ఇంటికొచ్చిన తరువాత ఉగ్రుడే అయ్యాడు. "హాస్పటల్‌కు ఎందుకు తీసుకెళ్లలేదు'' అని భార్యను అడిగాడు.

"వర్క్ ఎక్కువగా ఉంది. లీవు దొరకలేదు'' నిర్లక్ష్యంగా అంది. పైగా "జండూబామ్ కొనిచ్చానుగా'' ఎంతో ఔదార్యంగా చెప్పింది. దాని ఫలితమే ఇల్లొదిలి రావడం.

రెండురోజులు హోటల్‌లో వుండి ఫ్రెండ్ ద్వారా దొరికిన ఇంట్లోకి మారాడు రమేష్.

రాఘవరావు మాత్రం భార్యాభర్తలని విడదీసిన పాపం తనదేనంటూ గిల్టీగా ఫీలవ్వసాగాడు.

భార్యాభర్తల బంధం గురించి, కుటుంబ విలువల గురించి వివరించి కొడుకు మనసు మార్చాలని శతవిధాల ప్రయత్నించేవాడు.

కానీ రమేష్ ఈ విషయంలో తండ్రితో ఎంతమాత్రం ఏకీభవించలేదు. ఆయన మాటలను తేలిగ్గా కొట్టిపారేసాడు.

పిల్లల్ని చూడాలని, వారితో మాట్లాడాలని మనసు తపించిపోయినా పట్టుదలగా ఉన్నాడు.

పదిహేనురోజుల్లోనే తండ్రి డల్ అవడం చూసి బాధపడ్డాడు. పిల్లలతో గడిపిన సమయంలో ఎంతో ఎంతోషంగా, హుషారుగా ఉండేవారో గుర్తు చేసుకుని బాధపడ్డాడు.

***

మరో నెల గడిచింది.

రాఘవరావు, రమేష్ టీవీ చూస్తున్నారేగానీ ఆలోచనలన్నీ రాజ్యం, పిల్లల చుట్టూ తిరుగుతున్నాయి.

ఇంతలో పిల్లలొచ్చి "నాన్నా…' అంటూ రమేష్‌ని అల్లుకుపోయారు. "నాన్నా…మేము నీ దగ్గరే ఉండిపోతాం నాన్నా'' వెక్కుతూ అన్నాడు.

కలకాదుకదా అన్పించింది.

"నాన్నా…'' అంటూ కదుపుతుంటే కల కాదు, నిజంగానే తన పిల్లలు తన దగ్గరకు వచ్చేసారు.

సంతోషంగా వాళ్లని అక్కున చేర్చుకున్నాడు. కొద్దిసేపు మాటలే కరువయ్యాయి. కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

"ఛ…ఛ…ఇలా చేసానేమిటి? మంచి కొడుకుగా ఉండాలని మంచి తండ్రిలా ఉండడం మర్చిపోయాను. భార్యమీద కోపంతో పిల్లలకి శిక్ష వేసాను.

తెల్లగా బంతుల్లా ఉండే పిల్లలు బక్కచిక్కిపోయారు. ఆ తండ్రి హృదయం ద్రవించిపోయింది.

"అమ్మ రాలేదా?'' ఆశగా అడిగాడు వాళ్లను ముద్దాడుతూ.

"వచ్చింది?'' ఇద్దరూ ఒకేసారి అన్నారు.

"ఏది?'' చూపులు బయట సారిస్తూ అడిగాడు.

"ఒరేయ్ బంగారుకొండలూ… మిమ్మల్ని చూసి యుగాలైనట్లు ఉందిరా' మనవడ్ని, మనవరాల్ని ప్రేమగా దగ్గరకు తీసుకుంటూ అన్నాడు రాఘవరావు.

"తాతయ్యా'' పిల్లలిద్దరూ హత్తుకుపోయారు.

మసక వెలుతురులో అటువైపు తిరిగి నిలబడిపోయిన ఆమెను చూస్తూ ''ఏంటి రాజ్యం… అక్కడే ఆగిపోయావేం ముందు లోపలకు రా'' అన్నాడు రమేష్.

భర్త పిలుపులోని అభిమానానికి, మార్దవానికి రాజ్యం కదిలిపోయింది. ఆమె కళ్లవెంట నీళ్లు గిర్రున తిరిగాయి.

"నన్ను క్షమించండి. మీమీద దిగులుతో పిల్లలు అలమటించిపోయారు. అన్నం తినకుండా మారాం చేసేవారు. అప్పుడు మామయ్య మీద మీకున్న ప్రేమ అర్థమైంది. ఆయన పెద్దరికానికి విలువ ఇవ్వకుండా చాలా మూర్ఖంగా ప్రవర్తించాను. మామయ్యను చాలా కష్టపెట్టాను. మీ నాన్నని చూసినట్లు చూసుకో అన్నారు. కానీ నేనలా అనుకోలేకపోయాను. సంస్కారం లేకుండా ప్రవర్తించాను. నా నిర్లక్ష్యంవల్లే మామయ్య పడిపోయారు. మా నాన్నకే ఇలా జరిగుంటే… మా వదిన నుంచి ఇలాంటి తిరస్కారం ఎదురైతే…? ఒక్కక్షణం ఆ ఊహే ఒక్కక్షణం భరించలేకపోయాను. అందుకే నన్ను నేను సరిదిద్దుకున్నాను.మామయ్య వచ్చిన తరువాత పిల్లల్లో మొండితనం తగ్గి బుద్ధిమంతుల్లా అయ్యారు. తాతయ్య సాన్నిహిత్యం వారికెంతో సంతోషాన్నిస్తుంది'' ఇంకా రాజ్యం ఏదో చెబుతూనే వుంది.


రమేష్‌కి ఆ మాటలేవీ వినిపించడంలేదు.

'నన్ను నేను సరిదిద్దుకున్నాను' అన్న మాటలే అతని చెవుల్లో మారుమోగుతున్నాయి.

"రండి మామయ్యని క్షమాపణ అడగాలి'' రమేష్ చేయి పట్టుకుని ఆమె లోపలకు నడిచింది.

అతను చెప్పలేని ఆనందంతో ఆమె వెంట నడిచాడు.

★



## అగ్నిపర్వతంలోకి దూకిన సాహసి

రష్యాలో ఒకప్పుడు ప్రజ్వర్లి చల్లబడిన ముట్నోవిస్కీ అగ్ని పర్వత ముఖంలోకి ఇటీవల హెలికాప్టర్ మీద నుంచి రష్యన్ పేరాజంపర్ రోజోత్ సురక్షితంగా దూకి రికార్డు సృష్టించాడు.

-తటవర్తి

